క్లుప్తంగా

నూతన నియామకం



నియామక పత్రం అందుకుంటున్న అనిల్‌యాదవ్

మీర్‌పేట: అఖిల భారతయాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా మీర్‌పేట కార్పొరేషన్ జిల్లెలగూడకు చెందిన కార్పొరేటర్ ఎనుగుల అనిల్‌యాదవ్ నియమితుల య్యారు. గురువారం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో మహాసభ జిల్లా అధ్యక్షుడు బర్ల జగదీష్‌యాదవ్ నియామక పత్రాన్ని అనిల్‌యాదవ్‌కు అందజేశారు. ఈ సందర్భం గా అనిల్‌యాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మ కంతో పదవిని అప్పగించిన పెద్దలకు కృతజ్ఞ తలు తెలిపారు. జిల్లాలోని యాదవులను ఏక తాటిపైకి తెచ్చి సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

అనాథలకు చీరల పంపిణీ

వనస్థలిపురం: వనస్థలిపురం ప్రశాంత్‌నగ ర్‌లోని శ్రీ కనకదుర్గ దేవస్థానం ఆధ్వర్యంలో గురువారం యాదాద్రి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని అమ్మ నాన్న అనాథల పుణ్యక్షే త్రంలో 300 చీరలను అనాథలకు అంద జేశారు. అమ్మవారికి భక్తులు కానుకగా ఇచ్చిన చీరలను అనాథలకు అందజేశామని ఆలయ చైర్మన్ సంరెడ్డి భుజంగరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి పిన్నింటి పద్మారెడ్డి, కోశాధికారి కొండా వీరేశం , కన్వీనర్ రామస్వామి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి నిధులివ్వాలి

సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి



సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు

మంచాల: గ్రామాభివృద్ధికి ప్రభుత్వం అధిక నిధులు ఇవ్వాలని ఆరుట్ల సర్పంచ్ కొంగర వి ష్ణువర్ధన్‌రెడ్డి కోరారు. గురువారం ఆరుట్ల గ్రా మంలో గ్రామ పంచాయతీ నిధులు రూ.5 లక్ష లతో సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గ్రామ పంచాయతీ నిధులతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తె లిపారు. మండలంలోనే మేజరు గ్రామ పంచా యతీ కావడంతో నిధుల కొరతతో పాటు సమ స్యలు కూడా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ జంగయ్య గౌడ్, మాజీ సర్పం చ్‌లు జంగారెడ్డి, యాదయ్య, మోహన్ నాయ క్, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనకు చరమగీతం పాడుదాం



కొంగరకలాన్ తండా గిరిజనులతో మాట్లాడుతున్న శేఖర్‌గౌడ్

ఇబ్రహీంపట్నం రూరల్: బీఆర్‌ఎస్ పాలనకు చరమగీతం పాడాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శేఖర్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఏఐ సీసీ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి కొంగర కలాన్ తండాలో శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో పల్లె నిద్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో ప్రజలకు రక్షణ లేదని, రాచ రిక పాలన సాగుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ప్రజలకు మేలు జరుగుతుం దన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

సేవలను సద్వినియోగం చేసుకోండి

ఎంపీపీ కమ్లీమోత్యానాయక్



దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ తదితరులు

కడ్తాల్: స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ సూచిం చారు. గురువారం మండలంలోని ముద్విన్ గ్రామంలో సర్వ్ సీబీఆర్ ప్రాజెక్ట్ దివ్యాంగుల సేవా సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత బస్ పాసులు, దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్న సర్వ్ సంస్థకు సహాయాన్ని ఎంపీపీ కొనియాడారు. స్వచ్ఛంద సేవలు పేదలకు ఆదుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ అనిల్‌కుమార్, సంస్థ అధ్యక్షురాలు మీనాక్షీ, సర్పంచ్ యాద య్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బస్తీకి చేరువైన వైద్యం

- పెరుగుతున్న రోగుల తాకిడి
- రోగం ఏదైనా వైద్యం ఇక్కడే..
- అందుబాటులోకి అన్ని రకాల సేవలు
- సంజీవిని యాప్‌లో దీర్ఘకాలిక వ్యాధుల వివరాల నమోదు



రోగిని పరీక్షిస్తున్న వైద్యుడు



భగత్‌సింగ్‌నగర్‌లో బస్తీ దవాఖానా

హుడాకాంప్లెక్స్: బస్తీ దవాఖానాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. దగ్గు, జలుబు, జ్వరం వంటి సాధా రణ సమస్యలతో బాధపడుతున్న వారితో పాటు మధుమేహం, హైపర్ టెన్షన్, థైరాయిడ్ వంటి దీర్ఘ కాలిక సమస్యలతో బాధపడుతున్న అనేక మంది పేదరోగులకు అండగా నిలుస్తున్నాయి. అలాగే, గ ర్భిణులు కూడా పరీక్షల కోసం ఆశ్రయిస్తుండటం విశేషం. అవసరమైన వారికి మందులు సరఫరా చే యడంతో పాటు రక్త, మూత్ర పరీక్షలు నిర్వహిస్తు న్నారు. దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్న రో గుల వివరాలను సంజీవిని యాప్‌లో నమోదు చేసి రోగులను పెద్దాసుపత్రులకు సిఫార్సు చేసి, ఎప్పటి కప్పుడు వారి బాగోగులపై ఆరా తీస్తున్నారు.

రోజుకు సగటున వంద మంది రాక

బస్తీవాసులకు మెరుగైన వైద్య సేవలు అందించా లనే ఉద్దేశంతో ప్రభుత్వం జీహెచ్‌ఎంసీ పరిధిలో బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసింది. సరూర్‌న గర్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోనే 10 దవాఖానాలు ఉన్నాయి. దగ్గు, జలుబు, జ్వరం వం టి సాధారణ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు గతంలో చికిత్సల కోసం ప్రైవేటు ఆసుప త్రులను ఆశ్రయించాల్సి వచ్చేది. ఇందుకు భారీగా ఖర్చు చేయాల్సి వచ్చేది. ప్రస్తుతం రక్త, మూత్ర పరీ క్షలతో పాటు ఇతర సాధారణ వైద్య సేవలన్నీ ఇక్కడే లభిస్తున్నాయి. ప్రస్తుతం ఒక్కో ఆస్పత్రికి రోజుకు సగటున వంద మంది వస్తుండటంతో ఆయా దవాఖానాలు రోగులతో కిటకిటలాడు తున్నాయి. వీరిలో 10 నుంచి 20 మంది కండ్ల కలక బాధితులు ఉంటుండటం విశేషం.

రోగ నిర్ధారణ పరీక్షలు

అంబేడ్కర్‌నగర్, భగత్‌సింగ్‌నగర్, వీవీనగర్, కామేశ్వర్‌రావుకాలనీ, అధికారినగర్, బైరామల్ గూడ, సుల్తాన్‌హల్యా, భూపేష్‌గుప్తానగర్, నందన వనం, గుంటి జంగయ్యనగర్, ఎన్టీఆర్‌నగర్ ఫేజ్–2, భరత్‌నగర్ బస్తీ దవాఖానాలు ఉన్నాయి. ఆయా బస్తీ దవాఖానాల్లో ఒక మెడికల్ ఆఫీసర్ సహ స్టాఫ్‌నర్సు, ఆశవర్కర్ ఉన్నారు. రక్త, మూత్ర పరీక్షల కోసం నమూనాలు సేకరించి, తెలంగాణ డయాగ్నొస్టిక్‌కు పంపి పరీక్షిస్తున్నారు.

- బీపీ, షుగర్, థైరాయిడ్ మందులతో పాటు సాధారణ వ్యాధులకు సంబంధించిన మం దులు, సిరప్‌లు ఉచితంగా అందజేస్తుంది.
- ఆయా బస్తీ దవాఖానాల్లో మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు లేక వైద్య సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు.

సాధారణ వైద్యసేవలన్నీ అక్కడే



బస్తీ దవాఖానాల్లో సాధార ణ వైద్య సేవలన్నీ అందిస్తు న్నాం. సీజనల్ వ్యాధులపై బస్తీవాసులకు అవగాహన కల్పిస్తున్నాం. వ్యాధి నిర్ధా రణ పరీక్షలు చేసి, ఆ మేర కు మందులు అందజేస్తున్నాం. కేవలం సీరియస్ అ యిన వారిని మాత్రమే టీచింగ్ ఆస్పత్రులకు సిఫా ర్సు చేస్తున్నాం. ఇక్కడికి రోజుకు 20–30 మంది రో గులు వస్తున్నారు. – డాక్టర్ చేతన్, భగత్‌సింగ్‌నగర్

ప్రజలకు భరోసా ఇవ్వాలి: డీసీపీ సాయిశ్రీ

హస్తినాపురం: పోలీసులు ప్రజలకు మేం ఉన్నామన్న భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉందని, అందుకోసం ప్రతి ఒక్కరూ బాధ్య తగా వ్యవహరించాలని ఎల్‌బీనగర్ జోన్ డీసీపీ బి. సాయిశ్రీ అన్నారు. గురువారం వ నస్థలిపురం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న 11 మంది బాధితులకు ఫోన్లను తిరిగి ఇచ్చారు. సాంకేతిక ఆధారాలు ఉపయోగించి ఫోన్లను పోలీసులు రికవరీ చేశారు. ఈ సందర్భంగా డీసీపీ సాయిశ్రీ మాట్లాడుతూ, సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు వాటిని రికవరీ చేసి ఇచ్చేందుకు ప్రతి పోలీసు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు వనస్థలిపురం ఏసీపీ ఎస్. భీంరెడ్డి, సీఐ జలేంధర్‌రెడ్డి, డీఐ వెంకట్ పాల్గొన్నారు.



రికవరీ చేసిన సెల్‌ఫోన్లను బాధితులకు అందజేస్తున్న డీసీపీ సాయిశ్రీ

సర్వేకు ప్రజలు సహకరించాలి

మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్



సర్వేను పరిశీలిస్తున్న బి.వెంకట్రామ్

తుక్కుగూడ: తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలను సర్వే ద్వారా గుర్తిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రామ్ పేర్కొన్నారు. గురువారం తుక్కు గూడ మున్సిపాలిటీలో అనాథ పిల్లల సర్వే కార్యక్ర మాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉన్నతస్థాయి అధికారులు సూచన మేరకు 0 నుంచి 23 సంవత్సరాలు వయస్సు వారిని గుర్తిస్తున్నామన్నారు. ఇందుకు మున్సిపల్ టీం సభ్యులు ఇంటింటా సర్వే చేస్తున్నారని తెలిపారు. మొదటి రోజున మున్సిపా లిటీ వ్యాప్తంగా 25 మంది అనాథలను గుర్తించమ న్నారు. ప్రజలు సర్వేకు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాలతో చెలగాటం

దేప భాస్కర్‌రెడ్డి



లబ్ధిదారులతో కలిసి ఆందోళనలో పాల్గొన్న భాస్కర్‌రెడ్డి

హుడాకాంప్లెక్స్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదల జీవితాలతో ఆడుకుంటోందని మహేశ్వరం నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దేప భాస్కర్‌రెడ్డి విమర్శించారు. గృహలక్ష్మి పథకం దరఖాస్తులు తహసీల్దార్ కార్యాలయంలో తీసుకోవడం లేదన్న సమాచారంతో లబ్ధిదారుల్లో ఆందోళన నెలకొంది. దీంతో గురువారం భాస్కర్‌రెడ్డి తహసీల్దార్ కార్యా లయం ఎదుట ఆందోళనకు దిగారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన వారందరికీ తొలి విడతలోనే రూ.3లక్షలు మంజూరు చేయాల న్నారు. దరఖాస్తులు తీసుకుని తహసీల్దార్ కార్యా లయానికి వెళితే ఇక్కడ కాదు మున్సిపాలిటీ కార్యా లయానికి వెళ్లమని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్నాయని ఓట్ల కోసం ప్రజలను మభ్యపెట్టడానికే దళితబంధు , బీసీబం ధు, గృహలక్ష్మిని వివిధ పేర్ల దరఖాస్తులతో ప్రజ లను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కార్య క్రమంలో సరూర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివప్రసాద్, నాయకులు ధన్‌రాజ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్‌అలీ, భాస్కర్, ఎస్సీసెల్ అధ్య క్షుడు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై ప్రశ్నిస్తే ఉలుకెందుకు?

బీజేపీ నేత కపిల్‌గౌడ్



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

పహాడీషరీఫ్: తమ నాయకుడు అందెల శ్రీరాములు యాదవ్ పట్ల ఇష్టానుసారంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని బీజేపీ జల్‌పల్లి మున్సిపాలిటీ అధ్య క్షుడు ఎం.కపిల్‌గౌడ్, కౌన్సిలర్లు బుడుమాల యాదగిరి, ఎనగండ్ల ప్రశాంతి శ్రీధర్ గౌడ్‌లు బీఆర్ ఎస్ నాయకులను హెచ్చరించారు. గురువారం వారు విలేకర్లతో మాట్లాడుతూ.. 19వ వార్డులో నెలలగా మురుగు పారుతున్నా స్థానిక కౌన్సిలర్ పట్టించుకోలేదని శ్రీరాములు యాదవ్ ప్రశ్నిస్తే.. సదరు కౌన్సిలర్ స్థానికులను బెదిరించడం సరైంది కాదన్నారు.17వ వార్డులో ముందు చూపులేకుండా సీసీ రోడ్డు వేస్తుండడంతో.. స్థానికులు చందాలు వేసుకొని డ్రైనేజీ పైప్‌లైన్ వేసుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కో–ఆప్షన్ మెంబర్ కూడా కౌన్సి లర్ల మాదిరిగా వ్యవహరించడం ఏంటని ప్రశ్నిం చారు. మరోసారి బీజేపీపై అవాకులు, చవకాలు మాట్లాడితే తగిన రీతిలో బుద్ధి చెబుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు శాంతమ్మ, మల్లేష్, హరికృష్ణ, మురళీ, దిలీప్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, బాల శివుడు తదితరులు పాల్గొన్నారు.

ఫొటో, వీడియోగ్రాఫర్ల సమస్యలు పరిష్కరిస్తాం



ప్రమాణస్వీకారం అనంతరం యానియన్ ప్రతినిధులు

హస్తినాపురం: ఫొటో , వీడియోగ్రాఫర్స్ ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించేందుకు యూని యన్ తమ బాధ్యతగా వ్యవహరిస్తుందని ఫొటో , వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం హస్తి నాపురంలో ఏర్పాటు చేసిన నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హుస్సేన్, రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు జగ దీష్‌గౌడ్, నాగరాజు, చంద్రశేఖర్, సక్క సం జీవగౌడ్, విక్రం, రాజు, రామాచారి, రామస్వా మిగౌడ్ పాల్గొన్నారు.

రేపు తుర్కయంజాల్‌లో గద్దర్ సంతాప సభ



సమావేశంలో మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

తుర్కయంజాల్: ప్రజాగాయకుడు గద్దర్ సంతాప సభను తుర్కయంజాల్‌లోని రొక్కం సత్తిరెడ్డి గార్డె న్స్‌లో ఈ నెల 12న నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి హయత్‌నగర్ మండల జేఏసీ నాయకులు కందాల బల్‌దేవ్ రెడ్డి, కొంతం యాదిరెడ్డి తెలిపారు. ఈ సభకు సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని గురవారం విలేక రుల సమావేశంలో ప్రకటించారు. ఉమ్మడి హయత్ నగర్ మండలంలోని పలు ఘూలు, అంబేడ్కరాజ కీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, యువ జన సంఘాల సభ్యులు, ప్రజలు పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు నర్సింహా గౌడ్, బీఆర్‌ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు అశ్విని, సీపీఎం జిల్లా నాయకులు కిషన్, నాయకులు విష్ణు, దాసు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఉపాధి కల్పనే ధ్యేయం

కడ్తాల్: పేద ప్రజల ఉపాధి కల్పనే ధ్యేయం గా ఐక్యత ఫౌండేషన్ ద్వారా సేవలందిస్తు న్నామని, ఆ సంస్థ చైర్మన్, కాంగ్రెస్ నాయ కులు రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం కడ్తాల్ మండలం న్యామతా పూర్ పంచాయతీ పరిధిలోని నాగిరెడ్డిగూడ, రావిచేడ్, మద్దెలకుంట తండాల్లో పర్యటిం చారు. నాగిరెడ్డిగూడ తండాలో నిర్మిస్తున్న మేరమ్మయాడి, సేవలాల్ ఆలయ నిర్మాణా లకు సహాయం అందజేస్తామని తెలిపారు. అనంతరం రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉం టానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భారతమ్మ, నాయకులు విఠల య్యగౌడ్, యాదయ్య, జనార్దన్‌గౌడ్, యాదయ్య, రామస్వామి, ధర్మనాయక్,పా రేశ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టీఎస్‌యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

మంచాల: మంచాలలోని ప్రాథమిక పాఠశా లలో టీఎస్‌యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్స వాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యవర్గస భ్యురాలు సుగంధ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కులు, విద్యారంగ సమస్యలపై యూటీ ఎఫ్ రాజీలేని పోరాటం చేస్తోందని తెలిపారు. శాస్త్రీయ విద్యావిధానాన్ని అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతూనే ఉన్నామని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి కిషన్, మండల అధ్యక్షుడు అజ్మత్ ఖాన్, ప్రధాన కార్యదర్శి బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి రంగాలపై యువత దృష్టి సారించాలి

జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్: యవత స్వయం ఉపాధి రంగాలపై దృష్టి సారించాలని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ సూచించారు. మండల కేంద్రంలో ఎస్ఎస్ కమ్యూనికేషన్ మీ–సేవ కేంద్రాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భం గా జెడ్పీటీసీ మాట్లాడుతూ మీ–సేవ కేం ద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలం దించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్‌లు లక్ష్మినర్సింహరెడ్డి, శంకర్, ఎంపీటీసీ శ్రీనివా స్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ తదితరులున్నారు.

బోధనలో రాజీపడొద్దు

యాచారం: విద్యార్థులకు మెరుగైన విద్యనం దించే విషయంలో రాజీపడొద్దని కొత్తపల్లి గ్రామ సర్పంచ్ ఎండీ హబీబుద్దీన్ పేర్కొ న్నారు. గ్రామంలోని ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులకు ప్రారంభం నుంచే మెరుగైన విద్య నందిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. అనంతరం పాఠశాల కమిటీ చైర్మన్‌గా ఎండీ రఫిక్‌ను ఎన్నుకున్నారు.

కురుమల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



సబితారెడ్డిని కలిసిన కురుమ సంఘం నాయకులు

మంత్రి సబితారెడ్డి

మహేశ్వరం: కురుమల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభు త్వం నిరంతరం కృషి చేస్తుందని మంత్రి సబితారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలం లోని కురుమ సంఘం నాయకులు, ప్రజా ప్రతి నిధులు మంత్రి సబితను కలిసి కురుమ భవన్ ని ర్మాణానికి నిధులు కేటాయించి, గొర్రెలు, మేకలు మేపడానికి 10 ఎకరాల స్థలం కేటాయించాలని కో రారు. ఆమె మాట్లాడుతూ.. కురుమలు సామా జిక, విద్యా, ఆర్థిక, రాజకీయంగా ఎద గాలని అన్నారు. గొల్ల, కురుమలకు ప్రభుత్వం సంక్షేమ భవన్ నిర్మాణం చేసిందన్నారు. నియోజకవర్గ కేం ద్రంలో కురుమల భవనానికి స్థలం కేటాయించి ని ర్మాణానికి నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసు కుంటామని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమం లో మండల కురుమ సంఘం అధ్యక్షుడు రా య ప్ప, ఉపాధ్యక్షుడు బాల్‌రాజ్, ముత్యం, ప్రధాన కార్యదర్శి కుమార్, కోశాధికారి యాదగిరి, యాద య్య, బాల్‌రాజ్,లింగం, శ్రీశైలం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే గిరిజనుల అభివృద్ధి



దాసర్లపల్లి పెద్దమ్మతండాలో పర్యటిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కందుకూరు: తండాలు అభివృద్ధి చెంది, గిరిజనుల సమస్యలు పరిష్కారం కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆ పార్టీ నియోజకవర్గం నాయకుడు కొత్త మనోహర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి అ న్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని, టీపీసీసీ పిలుపు మేరకు బుధవారం మండ లంలోని దాసర్లపల్లి పెద్దమ్మతండాలో పర్యటించా రు. గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకుని అ క్కడే రాత్రి బస చేశారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలన్నారు. అధికారంలో కి వచ్చిన వెంటనే ధరణి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. సీఎం కేసీఆర్ ని యంతలా పాలిస్తూ తెలంగాణ ప్రజల్ని మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఆంజనేయ స్వామి మందిరం నిర్మాణాన్ని సొంత డబ్బుతో కట్టిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకు లు సంతోష్‌ముదిరాజ్, నవీన్, ప్రకాష్, నర్సింహ, యుగంధర్‌గౌడ్, ఎండీ రఫీజ్, కృష్ణయ్య, చందు నాయక్, శత్రునాయక్, కృష్ణనాయక్, భాస్కర్‌నాయ క్, రాజునాయక్, శ్రీనివాసనాయక్ పాల్గొన్నారు.

‘గృహలక్ష్మి’కి దరఖాస్తుల వెల్లువ



తుక్కుగూడ: మున్సిపల్ ఆఫీస్‌లో దరఖాస్తుదారులు



కందుకూరు: ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

తుక్కుగూడ: నిరుపేదలకు గృహయోగం కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథ కానికి మున్సిపాలిటీ వ్యాప్తంగా ప్రజల అధిక సం ఖ్యలో దరఖాస్తులు చేసుకుంటున్నారు. దరఖాస్తుల స్వీకరణకు మున్సిపాల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. సమయంలేకపోవ డంతో ప్రజలు జిరాక్స్ సెంటర్లు, కార్యాలయాల ఎదుట బారులు తీరారు.

అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేయాలని వినతి

కందుకూరు: గృహలక్ష్మి పథకం ద్వారా అర్హులంద రికీ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బి.శ్రీనివాస్ పేర్కొన్నారు. అనంతరం ఎంపీడీఓ వెంకట్రాములుకు వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాంచందర్ మాట్లాడుతూ.. గృహ నిర్మాణానికి రూ.3 లక్షలు సరిపోవని, రూ.5.50 లక్షలకు పెంచాలన్నారు. దరఖాస్తు గడువును ఆగస్టు నెలాఖరు వరకు పొడిగించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎ.కుమార్, బి.బాల్‌రాజ్, ఆర్.చందు, ఆర్.శేఖర్, జి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

జెడ్పీటీసీ వెంకటేశ్



విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ తదితరులు

తలకొండపల్లి: ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ అన్నారు. లక్ష్య సాధనతో విద్యార్థులు విద్యను అభ్యసించాలని పేర్కొన్నారు. గురువారం మండలంలోని చంద్ర ధన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 242 మంది విద్యార్థులకు ఉచితంగా ఆయన దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ట్రస్టు ఆధ్వర్యంలో గ్రామంలో నిర్మించిన ఉచిత ఇళ్లను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ఇళ్లు పూర్తి కాగా, మరో 30 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ సుధాకర్, సింగిల్‌విండో డైరెక్టర్ రాజేందర్, రవీందర్‌రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

ఖబర్‌స్తాన్‌ను రద్దు చేయాలి

ఖానాపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూమిలో ఖబర్ స్తాన్ నిర్మించేందుకు ప్రభుత్వం జీఓ జారీ చేసింద ని, మంజూరైన ఖబర్‌స్తాన్‌ను రద్దు చేయాలని జెడ్పీటీసీ వెంకటేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ స్థలంలో గురుకుల పాఠశాలతో పాటు వసతిగృ హాన్ని నిర్మించాలని సూచించారు. జీఓను ఉపసం హరించుకోవాలని, లేకుంటే ఆందోళనలు నిర్వహి స్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పం చ్ వెంకట్రామిరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ యాదయ్య, నాయకులు శంకర్‌నాయక్, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.